కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు తుల ఉమ

ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకుడు జక్కుల వెంకటేశ్

కేటీఆర్, ఎమ్మెల్సీని కలిసిన బీఆర్‌ఎస్ శ్రేణులు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం పార్టీ రాష్ట్ర నాయకురాలు తుల ఉమ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సంఘం నాయకుడు జక్కుల వెంకటేశ్ హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

-సారంగాపూర్, జనవరి 1

ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

జగిత్యాల, జనవరి 1: జోనల్ విధానం, 317 జీవో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టులా ఉందని, రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాకో జోనల్ పేరిట పది జోనళ్లు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. డీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను బుధవారం ఆయన జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో టీచర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్నం రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, యూత్ కాంగ్రెస్ నాయకులు రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాయకులు గాజుల రాజేందర్, ముకేశ్ ఖన్నా, రఘువీర్ గౌడ్, దుర్గయ్య, రేపల్లె హరికృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్సీని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గౌతమ్ రెడ్డి, టీవీ సూర్యం, ప్రభాకర్ రావు, ఎన్నం కిషన్ రెడ్డి, పన్నాల లక్ష్మీరెడ్డి, రాజ్‌కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు విజయలక్ష్మి, సరిత-రమేశ్ రావు, రజిత, చిట్ల లత, తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి

మేడిపల్లి, జనవరి 1: ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన భీమారం మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ శ్యామ్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమారం మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఆకునూరి భూమరాజం (49) మంగళవారం రాత్రి బస్టాండ్ నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన ఓ బాలుడు ద్విచక్ర వాహనంపై అజాగ్రత్తగా, అతి వేగంగా వచ్చి భూమరాజంను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భూమరాజంకు భార్య లత, కుమారుడు శివ ఉన్నారు. లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

CHANGE OF NAME

★Mule VijayaLaxmi, W/o Mule Muninder H.No. 4-131/1, V/o Satrajupalle, Vemulawada mandal, Rajanna Sircilla Dist., have changed my Name as "Mule Laxminarsamma"
NTK-0000

CHANGE OF NAME

I, 23102820X, SEP RANGU PRASHANTH, H.No. 2-40, V/o. Laxmipur, Thangallapalli mandal, Rajanna Sircilla Dist, Telangana, Pin. 505301, have changed my wife's Name RANGU MOUNIKA to NALLAGONDA MOUNIKA For Records and Documents and for all purposes vide an affidavit sworn before Notary, Rajanna Sircilla, Telangana. SL.No. 4052/45 Dated. 28/12/24 For Public.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కోరుట్లలో ట్రా'ఫికర్'

- పని చేయని ట్రాఫిక్ సిగ్నల్స్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పాదచారులు

కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు క్రాసింగ్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయక పోవడంతో ఇష్టారీతిలో వాహనాల రాకపోకలు(ఫైల్)

కోరుట్ల, జనవరి 1: కోరుట్ల పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయకపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. లక్షపై చిలుకు జనాభా ఉన్న కోరుట్లలో రద్దీ కారణంగా ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పండుగల సీజన్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. పట్టణంలోని జాతీయ రహదారిపై కల్లూరు రోడ్డు క్రాసింగ్ చౌరస్తా, నంది చౌరస్తాలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ రెండు నెలలుగా పని చేయడం లేదు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలతో పాటు ఈ రెండు చోట్ల చౌరస్తాల నుంచి రోడ్డుపైకి చేరే క్రమంలో ట్రాఫిక్ నియంత్రణ లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పెద్ద ఎత్తున వాహనాలు తిరిగే ఈ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలువురు వాహనదారులు వేగంగా వస్తూ నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ట్రాఫిక్ కానిస్టేబుళ్లను నియమించి ట్రాఫిక్ చిక్కులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జగిత్యాల: పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద నిరసన తెలుపుతున్న హమాలీలు

కోరుట్ల: పట్టణంలో..

కూలి రేట్లు పెంచాలని హమాలీల నిరసన

జగిత్యాల/కోరుట్ల/ధర్మపురి, జనవరి 1: ఇచ్చిన హామీ మేరకు తమకు కూలి రేట్లు పెంచాలని జిల్లాలోని పౌరసరఫరాల శాఖ గోదాముల కార్మికులు సమ్మె బాట పట్టారు. ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చినా అధికారులు స్పందించకపోవడంతో బుధవారం నుంచి వారంతా విధులు బహిష్కరించి, నిరవధిక సమ్మెకు దిగారు. కాగా, జగిత్యాలలోని సివిల్ సప్లయ్ గోదాం వద్ద హమాలీల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూలి రేట్లు పెంచి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు మల్లయ్య, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీలు నిరసన తెలిపారు.

ధర్మపురి: గోదాం ఎదుట నిరసన తెలుపుతున్న హమాలీలు

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, పెంచిన కూలి రేట్ల జీవో విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ హమాలీ సంఘం అధ్యక్షుడు ఇస్తారి, సభ్యులు ఉన్నారు. ధర్మపురిలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట హమాలీలు నిరసన తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీనివాస్

కోరుట్ల, జనవరి 1: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరుట్ల ఎంవీఐ శ్రీనివాస్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని రవాణా శాఖ యూనిట్ కార్యాలయ ప్రాంగణంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై ఆయన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంవీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, వాహనదారులు, ఆటో డ్రైవర్లు పాటించాల్సిన నియమాలు, వెంట ఉంచుకోవాల్సిన పత్రాల గురించి వివరించారు. అనంతరం భద్రతా వారోత్సవాలకు సంబంధించిన స్టిక్కర్లను వాహనాలకు అతికించారు. అవగాహన పోస్టర్లను వాహనదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ అభిలాష్, మెట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజు, వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఫీ, వాహనదారులు, కార్యాలయ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కథలాపూర్, జనవరి 1: మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పుట్టిన రోజు వేడుకలను బుధవారం బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ వద్ద బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా లోక బాపురెడ్డి రైతులకు అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, గుండారపు గంగాధర్, కొండ ఆంజనేయులు, నాంపెల్లి లింబాద్రి, ఎండీ రఫీ, బూస రమేశ్, చీటి విద్యాసాగర్‌రావు, వేణుగోపాల్, శంకర్, గంగు, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి సత్కారం



డీఎస్పీ రాములును సన్మానిస్తున్న భాస్కర్, తదితరులు

మెట్‌పల్లి, జనవరి 1: మెట్‌పల్లి డీఎస్పీ రాములును బుధవారం తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మం, రాజేశ్ ఉన్నారు.

నేడు త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెగడపల్లి, జనవరి 1: పెగడపల్లి, మల్యాల, కొడిమ్యాల మండలాలకు గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ రాజిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాలకు కొత్త లైన్ వేస్తున్నందున పూడూర్, గంగాధర్ 132/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఎల్‌సీ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీంతో వీటి పరిధిలోని నందగిరి, పెగడపల్లి, ఎల్లాపూర్, బతికపల్లి, లింగాపూర్, తక్కళ్లపల్లి, తాటిపల్లి, కొండగట్టు, మద్దుట్ల, మల్యాల, రాంపూర్, కొడిమ్యాల, పూడూర్, తిర్మలాపూర్, నమిలికొండలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా కొనసాగుతుందని రైతులు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆహ్లాదకర వాతావరణం కోసమే అర్బన్ పార్కు

అటవీ ప్రాంతంలో ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, జనవరి 1: నియోజకవర్గంలో ఆహ్లాదకర వాతావరణం కోసం అర్బన్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారీపేట్ ఫారెస్ట్‌లో నగర్‌వన్ యోజనలో భాగంగా రూ.2 కోట్లతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్కు అభివృద్ధి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగిత్యాల పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు పచ్చదనంతో కూడిన ఆహ్లాదకర వాతావరణం కోసం నగర్‌వన్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏకోటూరిజం, మున్సిపల్, సీడీపీ, తదితర నిధులతో అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రవిప్రసాద్, మున్సిపల్ చైర్మన్లు అడువాల జ్యోతి-లక్ష్మణ్, మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, అచ్యుత రావు, కౌన్సిలర్లు బద్దం లత-జగన్, కొలగాని ప్రేమలత-సత్యం, కూతురు రాజేశ్, తోట మల్లికార్జున్, గంగమల్లు, గంగాసాగర్, కో-ఆప్షన్ సభ్యులు, ఎఫ్ఆర్వో పద్మా రావు, డీఆర్వో శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

బీమా కోరేగావ్ విజయోత్సవ ర్యాలీ

జగిత్యాల రూరల్, జనవరి 1: మండలంలోని తిప్పన్నపేట గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో బుధవారం బీమా కోరేగావ్ విజయోత్సవ ర్యాలీ తీశారు. తిప్పన్నపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిప్పన్నపేట నుంచి జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే, జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్‌లో జిల్లా మాల సంఘం ఆధ్వర్యంలో బీమా కోరేగావ్ విజయోత్సవ ర్యాలీ, మాల సంఘం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాల సంఘం జేఏసీ చైర్మన్ నకుమల్ల లక్ష్మీనారాయణ, నాయకులు ఎం భాస్కర్, సామంతర వరుణ్‌కుమార్, కడారం విజయ్‌కుమార్, మద్దెల నారాయణ, బండ శంకర్, చేవెల్ల సుమన్, కాయితి శ్రీనివాస్, పులి గోవర్ధన్, నల్ల శ్యామ్, శోభన్, చిత్తారి ప్రభాకర్, నీరటి వెంకటేశ్, నర్ర రాజేందర్, శేర్ల రమేశ్, చింతకుంట గంగాధర్, మ్యాదరి రమేశ్, బోదనపు చందు, పుట్ట వంశీ, వెంకటేశ్, తోట జగన్, దేవయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మాల సంఘం నాయకులు

పోలీసుల తనిఖీలు

మెట్‌పల్లి/కోరుట్ల/మల్యాల, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. కాగా, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 7, మల్లాపూర్‌లో 3, ఇబ్రహీంపట్నంలో 6, కథలాపూర్‌లో 10, కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో 10 కేసులు నమోదైనట్లు డీఎస్పీ రాములు తెలిపారు. అలాగే, కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా, కొత్త బస్టాండ్, కార్గిల్ చౌరస్తా, అయ్యప్ప గుట్ట, కల్లూరు రోడ్డు, పట్టణ శివారు ప్రాంతాల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తాగి వాహనాలు నడుపుతున్న 20 మందిపై కేసు నమోదు చేశారు. సరైన వాహన పత్రాలు లేని, నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే, మల్యాల మండలంలో 9 మంది తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడగా కేసు నమోదు చేయడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ నరేశ్ తెలిపారు. సర్వాపూర్ గ్రామంలో వేడుకల్లో గొడవ జరిగినట్లు ఫిర్యాదు రాగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మల్యాల ఎక్స్‌రోడ్ చౌరస్తా సమీపంలో రోడ్డుపై లారీ నిలిపి ఉంచగా వెనుక వైపు ద్విచక్ర వాహనదారుడు వచ్చి ఢీకొట్టినట్లు పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా లారీని ఆపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పెగడపల్లి, జనవరి 1: నర్సింహునిపేటలోని వాయిస్ ఆఫ్ లవ్ చర్చిలో బుధవారం అదే గ్రామానికి చెందిన రైతు సంఘం మండల నాయకుడు సంది మల్లారెడ్డి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫౌండర్ ఎజ్రా మల్లేశం, చర్చి సభ్యులు అబ్రహం కిష్టయ్య, దీప, ప్రార్థన, రేఖ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రాయికల్, జనవరి 1: రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ జగిత్యాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు అచ్యుత రావు, రామ్మోహన్ రావు, రాజేశం, భాస్కర్ రావు, కత్రోజ్ గిరి, కూతురు శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రతిభ

కొత్తపల్లి, జనవరి 1 : డిసెంబర్ 31 నుంచి జనవరి 1 వరకు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ యోగా పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారు. 10 నుంచి 14 సంవత్సరాల్లోపు ట్రెడిషనల్ యోగాసన పోటీల్లో మానకొండూర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న పురాణం దీపక్ స్వర్ణ పతకం, ఆర్టిస్ట్ యోగాలో జే అశ్విత్ రజత పతకం, రిథమిక్ యోగాలో హర్షిత్ బాలాజీ రజత పతకం సాధించారు.

బీఆర్‌ఎస్ యూత్ నాయకుడికి పరామర్శ

కోటేశ్వర్‌రావును పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

పెగడపల్లి, జనవరి 1: మండలంలోని రాంబద్రునిపల్లి మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్‌రావు కుమారుడు, బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు కోటేశ్వర్‌రావు అనారోగ్యంతో బాధపడుతూ నగునూర్‌లోని ప్రతిమ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాగా, బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. కోటేశ్వర్‌రావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు ఇరుగురాల ఆనందం, బాల్సాని శ్రీనివాస్‌గౌడ్, నాగుల రాజశేఖర్‌గౌడ్, వెల్మ సత్యనారాయణరెడ్డి, మడిగెల తిరుపతి, వీరేశం తదితరులున్నారు.

సహకార సంఘాల ఏర్పాటుకు నేడు ప్రత్యేక సమావేశం

మల్యాల/ జగిత్యాల టౌన్, జనవరి 1: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రస్తుతం జిల్లాలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో పాటూ నూతనంగా సహకార సంఘాలు ఏర్పాటు చేయడానికి జగిత్యాలలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయు సహకార సంఘాల గుర్తింపుకై ప్రస్తుత సహకార సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడంతో పాటూ వారి నుంచి అభిప్రాయాల సేకరణ, సలహాలు, సూచనలతో కూడిన నూతన సంఘాల ఏర్పాటుకై ప్రతిపాదనలను స్వీకరిస్తామన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

మెట్‌పల్లి: కేక్ కట్ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

జగిత్యాల/మెట్‌పల్లి/కోరుట్ల రూరల్/సారంగాపూర్/మేడిపల్లి/కథలాపూర్, జనవరి 1: మెట్‌పల్లి పట్టణంతో పాటు కోరుట్ల, మేడిపల్లి, భీమారం, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల ప్రజలు బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. జగిత్యాల మండలం ధరూర్ క్యాంపులోని కోదండ రామాలయంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ ప్రత్యేక పూజలు చేశారు. మెట్‌పల్లిలోని వాసవీ గార్డెన్స్‌లో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు-కార్యవర్గం

ఎన్నికైన మడేల్ లక్ష్మీనర్సింహ స్వామి రజక సంఘం కార్యవర్గ సభ్యులు

కొడిమ్యాల, జనవరి 1: మండలంలోని నల్లగొండ గ్రామంలో మడేల్ లక్ష్మీనర్సింహస్వామి రజక సహకార సంఘ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొగిలి పెద్ద నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా మొగిలి రవి, కోశాధికారిగా మొగిలి చిన్న నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా నేరేళ్ల రాజేశం, కొలకాని ఆకునూరి బాలు, కార్యదర్శిగా మొగిలి శ్రీనివాస్, సలహాదారుగా మొగిలి గంగయ్య, ఉప సలహాదారుగా మొగిలి మహేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బరిసె కళావేదిక ..

జగిత్యాల రూరల్, జనవరి 1: బరిసె కళావేదిక జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కొప్పుల వెంకటరమణ, అధ్యక్షుడిగా పులి గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా కునుమల్ల సుమన్, బేతి సాయిలు, ప్రధాన కార్యదర్శిగా కండ్లె అంజి, కోశాధికారిగా బోదనపు నటరాజ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పలిగిరి రాజేందర్, బోగే అశోక్, ప్రచార కార్యదర్శిగా బత్తుల నరేశ్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా పలువురిని ఎన్నుకున్నారు.

రెసిడెంట్ టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ..

నూతన కార్యవర్గ సభ్యులతో సొసైటీ సభ్యులు

కోరుట్ల రూరల్, జనవరి 1: కోరుట్ల రెసిడెంట్ టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గంగుల నరేశం, గౌరవ సలహాదారుగా బల్మూరి ఆనంద్‌రావు, అధ్యక్షుడిగా పులికాంత శశిధర్, ప్రధాన కార్యదర్శిగా యాగండ్ల గంగాధర్, ఉపాధ్యక్షులుగా శ్రీరాంకిషన్, చౌడారపు రాంప్రసాద్, కోశాధికారిగా బేతి మోహన్, సంయుక్త కార్యదర్శిగా మిర్యాల రామారావు, కార్యవర్గ సభ్యులుగా నలుగురిని ఎన్నుకున్నారు. వీరి ఎన్నిక పట్ల పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

పెర్కపల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

జగిత్యాల రూరల్, జనవరి 1: తిప్పన్నపేట గ్రామ పరిధిలోని పెర్కపల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, నాయకులు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. తిప్పన్నపేట నుంచి పెర్కపల్లికి 3 కిలో మీటర్ల దూరం ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పొందడంలో జాప్యం జరుగుతున్నదని విన్నవించారు.

కురుమ సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ ఎన్నిక

కార్పొరేషన్, జనవరి 1: కురుమ సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ సమావేశం నగరంలోని ఐటీ టవర్ సమీపంలోని గల జిల్లా కురుమ సంఘం భవనంలో రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం అనుమతితో అడ్‌హక్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా కడారి అయిలయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా కర్రె రాజు కురుమను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీర్ల బీరయ్య కురుమ, జిల్లా సలహాదారు చెట్కూరి రాములు కురుమ, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ కురుమ, యేగుర్ల అశోక్ కురుమ, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎగిత రవీందర్ కురుమ, జిల్లా సహాయ కార్యదర్శులు మేకల నర్సయ్య కురుమ, జూలపెల్లి రఘునందన్ కురుమ, కోశాధికారి ఎనుగుల కొమురయ్య కురుమ, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలె గట్టయ్య కురుమ, బైరి మల్లయ్య కురుమ, నీల పద్మ - కుమారస్వామి కురుమ పాల్గొన్నారు.